

# పిల్లి మెళ్లో గంట

శ్రీ వి. కె. ఎస్. శర్మ

నేనూ, మా వెంకటేశ్వర్లూ, వేసంగి శెలవల్లో కాకినాడ వెళ్లాం. ఫోర్తుఫారం పరీక్షలయ్యాయి. ప్యాసవుతామనే ధైర్యం.

వెంకటేశ్వర్లు ఫర్తుఫారమ్ కాకినాడలోనే చదివాడు. సూర్యారావుపేటలో ఆ మెయిన్ రోడ్డుకు దగ్గరగా ఒక పెద్ద మేడవుంది. ఆ మేడ పరిసరాల్లో మరి ఏయిల్లూ లేదు. ఆ మేడను చూడ్డంతోటే మా వాడికి ఎందుకో గుండె ఝల్లుమంది. ఉట్టినే బెదురుతున్నాడు. గేటుదాక వెళ్లి ఎందుకో వంగి చూశాడు. గుండె నిబ్బరం వచ్చినట్లుంది: దెబ్బతో తాను N. C. C. లో నేర్చుకున్న నడకతో నన్ను చేరి ఇంటి ముఖం పట్టాడు.

"ఎందుకురా! అల్లా వణికావ్, ఆ మేడను చూచి?" అని నేను అడిగితే, తేలుకుట్టిన దొంగలా ముఖంపెట్టి "ఆపక్కగా ఏదో జర్రున పాకినట్లయితే భయం వేసిందిరా!" అని అబద్ధమాడాడు. అయినా నేను నమ్మినట్లూరుకున్నాను.

నాకూ వీళ్ళకీ తెలిసినవాడు, యింకొకడున్నాడు. వాడే అబ్దుల్. వెంకటేశ్వర్లతో యింటికిచేరి చల్లబడగానే, వాడికి తెలియకుండా అబ్దుల్ యింటికి వెళ్ళి, "మా వెంకటేశ్వర్లు ఎందుకు వొణికిపోయాడో నీకేమయినా తెల్సునా?" అని అడిగాను. వాడదివిని నవ్వాడు కానీ, తాను కూడా అదోరకమైన వణుకుతోనే "అదికాదురా! అక్కడ రెండు వేటకుక్కలున్నాయిరా! వాటిని చూస్తే మాకు భయంరా!" అన్నాడు.

మా వెంకటేశ్వర్లు పాములాంటిదేదో వుందంటే, వీడు కుక్కలన్నాడు. నాకు నవ్వు వచ్చింది అయినా ఊరుకొన్నాను దగ్గర్లోనే యింకో క్రైస్తవ స్నేహితుడున్నాడు. వాడిపేరు రత్నం. వాడు అబద్ధాలు ఎప్పుడో కాని ఆడడు. వాడింటికి వెళ్ళి, యీ యిద్దరి మాటలూ చెప్పాను. అన్నీవిని "అవి కోతులురా" అన్నాడువాడు.

అసలు సంగతి వాడిల్లా చెప్పడం మొదలుపెట్టాడు.

"మిత్రత్రయమైన నేనూ, అబ్దుల్, వెంకటేశ్వర్లూ ఫర్తుఫారం పెద్దపరీక్షలయ్యాక సెలవలలో కలిసి తెగ తిరిగేవాళ్లంరా.

"వెంకటేశ్వర్లు ఏమేడను చూసి వణికాడో, ఆమేడలోకి కొత్తగా ఎవరో అద్దెకుదిగారు. వారికిద్దరు పిల్లలున్నారు. పిల్లల్ని ఎత్తుకోడానికి ఒకడ్ని, పనిచేయడానికి ఒకడ్ని వాళ్లతోపాటే పొరుగూరినుంచి తెచ్చుకున్నారు. పిల్లల్నెత్తుకునే వాడిపేరు రంగయ్య. వాడు ఖాళీగా ఏరిక్షా అయినా కనపడితే, రిక్షావాడక్కడ లేకపోతే, ఆ యిద్దరు పిల్లల్నీ అందులో ఎక్కించి ఇటూ, అటూ లాగే వాడు.


"ఒకరోజున మేము అటే తిరుగుతున్నాము. అప్పుడే రంగయ్య పిల్లలిద్దర్నీ ఎవడి రిక్షామీదనో ఎక్కించుకుని తిప్పుతున్నాడు. 'జల్దీ' 'జల్దీ' అని ఆ పిల్లలు కేకవేస్తుంటే వాడు జోరుగా పరిగెత్తి, రిక్షాని తిప్పడం చేతకాక, ఎదురుగా వున్న ఒక వేపచెట్టుకి ధభేలుమని గుద్దించాడు. రిక్షా అడ్డుకర్ర రెండు ముక్కలయింది. అది చూచి

రెండో బంట్రోతు "రిక్షామని సొచ్చి అడుగుతే ఏమని సెప్తావు?" అన్నాడు.

"రంగయ్య మాట్లాడకుండా యిద్దరు పిల్లల్ని చంక నేసుకొని ఇంట్లోకి పరిగెత్తాడు. మేము ముగ్గురం మాత్రం రిక్షావాడు రాగానే వాడితో, రంగయ్య బండీ విరకొట్టాడని చెప్దామనికూర్చున్నాము. ఇంతలో బంగారయ్య వచ్చి, తన రిక్షాను చూసుకుని "ఎవరు విరగకొట్టారని" అడిగితే వెంకటేశ్వర్లు ఎదురింటివారి నౌకరు విరగ్గొట్టాడని చెప్పి వాడి దగ్గరకు మేము ముగ్గురం వస్తాం పద మన్నాడు."

వెంకటేశ్వర్లకు బంగారయ్య రిక్షా, అంటే అంత పట్టుదల ఎందుకంటే తనకు బడిరోజుల్లో ఏకాలమయినా సరే,ఆ బంగారయ్య ఒకే బేరానికి వచ్చేవాడు. బంగారయ్య ఆపెద్ద మేడవద్దకు వెళ్లి, బండీ విరిగిపోయి నందుకు రిక్షా యజమాని తనవద్ద హెచ్చుధనం వసూలు చేస్తాడని చెప్పుకొని ఏడ్చాడు. ఆయింటి యజమానురాలు "మా రంగయ్య బండీ విరగకొట్టలే"దని మొండిగా చెప్పేలోగానే, రంగయ్య తప్పుకు పోయాడు. కాని మేముముగ్గురం మాత్రం ఆయింటిని విడువలేదు. బీదలకు అన్యాయం జరుగుతూ వుంటే చూడలేమని మహా ఆవేశ పడ్డాం.

"రంగయ్య విరగ కొట్టడం మేము చూశామని చెప్పాము. ఆవిడ "మీకు సాక్ష్యం ఏది?" అని అడిగేసరికి, "సాక్ష్యమా? మేం చాలమూ?"అని అడిగాము. ఆవిడ "ఊహూరువారు కనుక అంతా ఏక



పరిగెత్తుతున్న మాకు "ఈసారి యీ వీధికిరస్తే బడితపూజ చేస్తాను." అన్న ఆ యింటి యజమాని మాటలు మాకు వినిపించాయి.

మయి ఏమీ తెలియని అమాయకుడ్ని చేసి మా రంగయ్యని ఏడిపిస్తున్నారు". అంది. వెంకటేశ్వర్లు రెండో నౌకర్ని పిల్చి "నువ్వెందా' కారిక్షామని సొస్తే ఏమని సెప్తావు?' అని అడిగావు కదా!" అని అడిగాడు-తనమాట నెగ్గుతుందనే ధైర్యంతో. కాని వాడు "అసలు నేను మాట్లాడనే లేదు" అని తప్పుకొన్నాడు.

"ఏమీ చేయలేక మేము ఆ ప్రక్కనే వున్న కాళీస్థలంలో కూర్చున్నాము. వెంకటేశ్వర్లుకు ఏదో ఆలోచన మనసులో తళుక్కు మంది. ఇంకేం! వాడు మాతో "మనం ఆయింట్లోకి రాళ్లు విసురుదాం రండిరా! వాళ్లెవరయినా రాళ్లు

(43-వ పేజీ చూడండి)

(37–వ పేజీ తరువాయి)

ఎందుకు విసిరారని అడిగితే'మీకు సాక్ష్యమేం వుంది - చిన్న పిల్లలు కదా అని ఏమి చెయ్యని మా మీదికి మీరంతా ఏకమయి వచ్చారందాము" అన్నాడు.

"మాకది బాగా నచ్చింది వెంటనే నాల్గురాళ్లు విసిరాము. అందులో ఒకటి ఎవరికో తగిలి నట్టుంది. ఆయజమాను రాలు వాళ్ల బంట్రోతుల్ని పెద్దకొడుకుని (భర్త ఊళ్లో లేడు:- లేకపోతే ఆయన్నికూడాపుసిగొల్పేదే)తీసుకు వచ్చింది. వీళ్లని చూస్తే మాకు భయం వేయలేదు కానీ, వెనకాల దుడ్డుకర్రతో నిలబడ్డ,(వీళ్లకుయిల్లు అద్దికిచ్చిన) ఆయన్ని చూడగనే మాత్రం మా వెంకటేశ్వర్లు, బతికుంటే తరువాతయినా అన్యాయాలను అరికట్టవచ్చను కున్నాడు గాబోలు, పరుగు పుచ్చుకున్నాడు. మేముకూడా మా సత్తువ కొద్ది కాళ్లకు బుద్ధిచెప్పి పిక్కబలం చూపెట్టాము.

"పరిగెత్తుతున్న మాకు "ఈవీధికిసారి వస్తే నాకు చెప్పండి బడితపూజ చేస్తాను" అన్న ఆ యింటాయన మాటలు వినబడ్డాయి.

"అందుకే వెంకటేశ్వర్లు ఆ మేడను చూచి వణికాడు. వాళ్లిద్దరూ అప్పటికీ యిప్పటికీ ఆయింటి ముందర నుంచీ వెళ్తే ఆవంకర ముక్కు ఇంటాయన ఉన్నాడో లేదో చూచి, ఆయన గనుకవుంటే, వాయువేగ, మనో వేగాలతో వెనక్కి పరుగెత్తుతారు. ఆయినింట్లో లేకపోతే, ఎంతో గొప్పవాళ్లల్లాగా ఠీవిగా నడుస్తారు. వాళ్లసంగతి అల్లా వుండా - నేను మాత్రం ఆయన బతికున్నంత కాలమూ ఆయింట వైపైనా వెళ్లలేదంటేనమ్మూ. పాపం- నెలరోజుల క్రితమే యింటాయన విష్ణులోకానికి పయనమయారు" అని ముగించాడు రత్నం.

ఈ రత్నంగాడి గొప్పతనం కూడా నిమిషంలో బయట పడింది. వాళ్లిద్దరూ ఆవీధిలోకి ఎప్పుడైనా వెళ్ళేవారు: వీడసలు ఆదిక్కైనా వెళ్లడు!

నేనింటికి వెళ్లి, వెంకటేశ్వర్లతో, సందర్భము లేకుండానే, "మీకు సాక్ష్యం ఏది? మేం పిల్లలము కదాయని మీరంతా ఏకమయి వచ్చారు." అనగానే వాడు నన్ను వింతగ చూశాడు. తరువాత నేను "పాపం - ఆ పెద్దింటాయన విష్ణులోకానికి యాత్రచేసాడని" చెప్పగానే, మా వాడి ముఖారవిందము వికసించి"నిజంగానా"అని అడిగాడు. నేను "అబద్ధమనుకున్నావా" అన్నాను.

ఇంతలో మా మావయ్య-అంటే వెంకటేశ్వర్లునాన్న-"ఏ పెద్ద మేడాయనరా?" అని అడిగారు. నేను సంగతంతా వివరించాను. ఇదంతా విని మా మావయ్య "ఇన్ని బుద్ధులు చెప్పే నువ్వే పారిపోయి వచ్చేవేరా, పిరికివాడా! మీావని, పిల్లిమెళ్లో గంట కట్టినట్లుంది" అన్నారు.

మావాడు నాకు బావ కనుక, వాణ్ణి నేను 'పిల్లి మెళ్లో గంటా'అని పిలిచేవాణ్ణి. అట్లా పిలిచినరోజున వాడు అన్నం తినేవాడు కాదు. వాడు మీకు కనబడితే మాత్రం వాణ్ణి అలా పిలవకండేం? ★

(35-వ పేజీ తరువాయి)

పట్టుకు లాగింది. శారద పెంకితనంగా పుష్ప చెయ్యి విదిలించబోయి కాలుజారి మెట్లమీదనుంచి దొర్లుతూ క్రింద పడిపోయింది.

శారద తల్లి ఆదుర్దాగావచ్చి క్రింద పడివున్న శారదను లేపింది. శారద భయంతో లేచి చూచింది. తీరా చూస్తే తను వున్నది తన యింట్లోనే: లలితా వాళ్ల మేడలో కాదు! అయితే యిదంతా కల అన్నమాట!! "ఏమిటే, అంత గాబరాగా కేకలువేశావు? మంచం మీాద నుంచి క్రిందపడ్డావు. దెబ్బలేమి తగల్లేదు కదా?" అంటూ శారదా వళ్లు తడుముతున్నది తల్లి. ఆమెకి జరిగినదంతా ఏమని చెప్తుందీ-శారద మాత్రం!

★